# Goldmedal Electricals to set up ₹ 125-cr plant in Hyderabad.

## Coverage: **: Velugu**

*Date : August 09th, 2019*

# గోల్డ్‌మెడల్ 125 కోట్ల పెట్టుబడి

**హైదరాబాద్, వెలుగు :** ఎలక్ట్రికల్ వస్తువులు తయారు చేసే గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్ హైదరాబాద్ సమీపంలో రూ. 125 కోట్ల పెట్టుబడితో ఫ్యాన్ల తయారీ యూనిట్ నెలకొల్పనుంది. సరయిన స్థలం కోసం వెతుకుతున్నామని, ఏడాదిలోపే ఈ యూనిట్ ఉత్పత్తి మొదలుపెడుతుందని కంపెనీ డైరెక్టర్ ప్రవీణ్ జైన్ వెల్లడించారు. రాబోయే మూడేళ్లలో ఈ పెట్టుబడి పెట్టనున్నామని, యూనిట్ మొత్తం 150 మందికి ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. ఇప్పటికే దేశంలో మూడు తయారీ యూనిట్లు ఉన్నాయని, ఆంధ్ర ప్రదేశ్‌లోని విజయవాడ వద్ద పీవీసీ పైప్స్ తయారీ యూనిట్ ఉందని చెప్పారు. మిగిలినవి రాజస్థాన్‌లోని భివాండి, ముంబైలలో ఉన్నాయన్నారు. 2018-19 లో రూ. 1,400 కోట్ల టర్నోవర్ సాధించామని, గత కొన్నేళ్లుగా ఏటా 40 శాతం చొప్పున వృద్ధి నమోదు చేస్తున్నామని జైన్ తెలిపారు. 2019-20లో రూ. 2 వేల కోట్ల టర్నోవర్ అధిగమించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, వచ్చే మూడేళ్లలో ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)కి రావాలనుకుంటున్నామని ప్రవీణ్ జైన్ వెల్లడించారు. ఇండియాలోని 22 రాష్ట్రాలలో తమ ఉత్పత్తులకు అమ్మకాలున్నాయని, రెండు తెలుగు రాష్ట్రాల మార్కెట్లూ తమకు కీలకమైనవేనని పేర్కొన్నారు. ఇండియాలోని ఇళ్లలో వాడే ప్రతి ఆధునిక ఎలక్ట్రిక్



- తెలంగాణలో ఫ్యాన్ తయారీ యూనిట్
- మూడేళ్లలో ఐపీఓకి రెడీ

ఎక్విప్‌మెంట్‌నూ గోల్డ్‌మెడల్ తయారుచేస్తోందని చెప్పారు. ఎలక్ట్రికల్ స్విచెస్, ఎంసీబీలు, వైర్, ఎల్ఈడీ ప్రొడక్ట్స్, పీవీసీ పైప్స్ తయారు చేసే తాము ఇటీవలే ఐఓటీ విభాగంలో ప్రవేశించామని, గత ఏడాది టర్నోవర్‌లో ఈ విభాగం నుంచి దాదాపు 2 శాతం వచ్చిందని తెలిపారు. భవిష్యత్‌లో ఈ విభాగం టర్నోవర్ పెంచాలని టార్గెట్‌గా పెట్టుకున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా 20 వేల మంది డీలర్ నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నామని, తాజాగా మొబైల్ యాప్ ఆధారంగా లాయల్టీ స్కీము 'ధన్ బర్‌సే' లాంఛ్ చేశామన్నారు. ఈ యాప్‌ను తమ కోసమే పేటీఎం ప్రత్యేకంగా రూపొందించిందని వెల్లడించారు.

V6 వెలుగు Fri, 09 August 2019
https://epaper.v6velugu.com/c/42303308